RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 311 పేజీలు : 6 వెల: రూ : 2 ఆదివారం , 31- మార్చి 2024

# రాష్ట్రంలో కరెంట్ కోతలు, తాగునీటి కొరత ఉండొద్దు: సీఎం రేవంత్ రెడ్డి





రాష్ట్రంలో అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేయాలని.. తాగునీటికి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. ఎండాకాలం కావటంతో రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ పెరిగిందని, అందుకు సరిపడే విద్యుత్తును అందించేందుకు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. డిమాండ్‌కు సరిపడేంత విద్యుత్తు అందుబాటులో ఉందని, కరెంటు పోయిందనే ఫిర్యాదు రాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎక్కడైనా సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించాలని సూచించారు. గత ఏడాది కంటే రాష్ట్రంలో ఈ ఏడాది అత్యధికంగా విద్యుత్తును సరఫరా చేయటం కొత్త రికార్డును నమోదు చేసిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మార్చిలో డిమాండ్ గణనీయంగా పెరిగిందని, పీక్ డిమాండ్ ఉన్నప్పటికీ కోత లేకుండా విద్యుత్తును అందించటంలో డిస్కంలు సమర్థవంతమైన పాత్ర పోషించాయని ముఖ్యమంత్రి ప్రశంసించారు. గత ఏడాదితో పోలిస్తే డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్తు సరఫరా గణనీయంగా పెరిగింది. రాష్ట్రంలో సగటున 9712 మెగావాట్ల విద్యుత్తు లోడ్ ఉంటుంది. గత రెండు వారాలుగా 14000 మెగా వాట్ల నుంచి 15000 మెగావాట్ల పీక్ డిమాండ్ ఉంటోంది. ఏప్రిల్ నెల రెండోవారం వరకు ఇంచుమించుగా ఇదే స్థాయిలో డిమాండ్ ఉంటుందని విద్యుత్తు అధికారులు అంచనా వేశారు.వేసవి అవసరాలకు అనుగుణంగా విద్యుత్తు సరఫరా చేసే కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా, పంటలు ఎండిపోకుండా, పరీక్షలకు ప్రిపేరయ్యే విద్యార్థులకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని చెప్పారు. గత ఏడాది(2023) జనవరి నుంచి మార్చి వరకు సగటున రోజుకు 239.19 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా అయింది. 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలల్లో రోజుకు సగటున 251.59 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా జరిగింది. గత ఏడాది మార్చి 14న 297.89 మిలియన్ యూనిట్లు సరఫరా అత్యధిక రికార్డు కాగా.. ఈ ఏడాది 308.54 మిలియన్ యూనిట్లతో కొత్త రికార్డు నమోదైంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనూ గత ఏడాదితో పోలిస్తే విద్యుత్తు సరఫరా మెరుగుపడింది.రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏప్రిల్, మే, జూన్ వరకు స్థానికంగా ఉన్న నీటి వనరులను ఉపయోగించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. బోర్ వెల్స్, బావులన్నింటినీ తాగునీటి అవసరాలకు వాడుకోవాలని, సమీపంలో ఉన్న నీటి వనరులన్నింటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడకుండా జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. సమస్య ఉన్న చోట తక్షణ పరిష్కారాలను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ఒక సీనియర్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలని ఆదేశించారు. వేసవి కోసం ప్రత్యేకంగా గ్రామాల వారీగా డ్రింకింగ్ వాటర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని చెప్పారు. అవసరాన్ని బట్టి రాష్ట్ర స్థాయి నుంచి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలలో తాగునీటి కొరతను అధిగమించేందుకు వాటర్ ట్యాంకులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ట్యాంకర్లు బుక్ చేస్తే ఆలస్యం లేకుండా 12 గంటల్లోపు అవసరమైన చోటికి చేరేలా చూడాలని, అందుకు సరిపడేన్ని ట్యాంకర్లు సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

# పీవీకి భారతరత్న ప్రదానం.



దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' ప్రదానోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భారతరత్న పురస్కారాలను ప్రదానం చేశారు. దివంగత మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు తరఫున ఆయన కుమారుడు ప్రభాకర్‌రావు ఈ పురస్కారాన్ని స్వీకరించారు. కాగా.. పలు రంగాల్లో అసాధారణ సేవలందించిన వారికి భారత ప్రభుత్వం భారతరత్నను ప్రదానం చేస్తోంది. అయితే, ఈ ఏడాది ఐదుగురు ప్రముఖులకు మూడు విడతల్లో అత్యున్నత పురస్కారం 'భారతరత్న'ను ప్రకటించింది. ఈ ఏడాదికి బిహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకుర్, బీజేపీ అగ్రనేత ఎల్‌కే ఆడ్వాణీ, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, మాజీ ప్రధాని చౌదరీ చరణ్‌సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు భారతరత్నను ప్రకటించారు. ఒకే సంవత్సరంలో ఎక్కువమందికి దేశ అత్యున్నత పురస్కారం ప్రకటించడం ఇదే తొలిసారి.ఇందులో నలుగురికి మరణానంతరం ఈ అవార్డు లభించగా.. నేడు వారి కుటుంబసభ్యులకు పురస్కారాన్ని ప్రదానం చేశారు. కర్పూరీ ఠాకుర్ తరఫున ఆయన కుమారుడు రామ్‌నాథ్, చౌదరీ చరణ్ సింగ్ తరఫున ఆయన మనవుడు జయంత్ సింగ్, స్వామినాథన్ తరఫున అవార్డును కుమార్తె నిత్యా రావు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, అమిత్ షా పలువురు కేంద్రమంత్రులు హాజరయ్యారు.కాగా.. ఎల్‌కే ఆడ్వాణీ అనరోగ్య సమస్యలతో బాధపడుతూ అవార్డు ప్రదానోత్సవానికి హాజరుకాలేకపోయారు. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ఆడ్వాణీ ఇంటికెళ్లి 'భారతరత్న' ను ప్రదానం చేయనున్నారు.తెలుగు ఠీవి అయిన పీవీ నరసింహారావుకు దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని గడిచిన నెల 9న ప్రకటించింది కేంద్రం. దేశాన్ని మలుపు తిప్పిన నాయకుడిగా %ాం% నరసింహారావుకు ఈ దేశ ప్రస్థానంలో కీలకమైన స్థానం ఉంది. 1991లో దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు, ఆయన ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. ఆర్థికరంగ నిపుణుడు డాక్టర్ మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక మంత్రిగా నియమించారు %ాం% నరసింహారావు. పండితుడు, రాజనీతిజ్ఞుడు అయిన పీవీ నరసింహారావు దేశానికి పలు హోదాల్లో సేవలు అందించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, ఎంపీగా, అసెంబ్లీ సభ్యుడిగా ఎన్నో ఏళ్లు బాధ్యతలు నిర్వర్తించారు పీవీ నరసింహా రావు. దేశం ఆర్థికంగా పురోగమించడానికి ఆయన దార్శనిక నాయకత్వం ఉపయోగపడింది. దేశాభివృద్ధికి %ాం% నరసింహారావు పటిష్ఠమైన పునాదులు వేశారు. సరళీకరణ విధానాలతో ప్రపంచ మార్కెట్లకు %ాం% తలుపులు తెరిచారు. భారత విదేశాంగ విధానానికి, భాషకు, విద్యారంగానికి ఆయన సేవలు అపారమైనవని భారత రత్న ప్రకటించిన సందర్భంగా ప్రధాని మోదీ కొనియాడారు.

# 'మేమంతా సిద్ధం' యాత్ర వేదికగా వైసీపీలో చేరిన జనసేన నాయకులు..



మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా దూసుకుపోతున్నారు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి. ఎన్నికల శంఖారావంలో భాగంగా మేమంతా సిద్ధం పేరుతో జగన్ చేపట్టిన బస్సుయాత్ర నాలుగో రోజు కర్నూలు, అనంతపురం జిల్లాల్లో కొనసాగింది. ఉదయం పత్తికొండ నుంచి బయలుదేరిన జగన్ ప్రచార రథం రతన మీదుగా తుగ్గలి చేరుకుంది. కోనసీమ జిల్లా ముమ్మడివరం నియోజకవర్గానికి చెందిన పలువురు జనసేన నేతలు.. తుగ్గలిలో జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు. ముమ్మడివరం జనసేన ఇన్‌ఛార్జ్ పితాని బాలకృష్ణతో పాటు పలువురు నేతలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు వైఎస్ జగన్. పత్తికొండ నియోజకవర్గం పరిధిలోని తుగ్గలిలో ప్రజలతో ముఖాముఖి నిర్వహించిన సీఎం జగన్.. తుగ్గలి పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.దేశంలో రూ. 3వేలు పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని చెప్పారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడాను గమనించాలని కోరారు. లంచాలు, వివక్షకు అవకాశం లేకుండా అర్హులందరికీ పథకాలు అందిస్తున్నామన్నారు జగన్. అనంతరం ప్రజల నుంచి సలహాలు సూచనలు స్వీకరించారు. తుగ్గలిలో ముఖాముఖి ముగిసిన అనంతరం తిరిగి ప్రారంభమైన జగన్ బస్సుయాత్ర గుంతకల్లు నియోజకవర్గంలో కొనసాగింది. బసినేపల్లిలో ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డితో పాటు పలువురు వైసీపీ నేతలు వైఎస్ జగన్‌కు స్వాగతం పలికారు. అనంతరం గజరాంపల్లి, జొన్నగిరి మీదుగా గుత్తి చేరుకుంది సీఎం జగన్ బస్సుయాత్ర. గుత్తి రోడ్‌షోకు జనం నుండి భారీ స్పందన వచ్చింది. వెల్లువలా తరలివచ్చిన ప్రజలు.. రోడ్‌షోలో పాల్గొన్నారు. గుత్తి రోడ్‌షో ముగిసిన అనంతరం.. పామిడి, కల్లూరు, అనంతపురం బైపాస్, రాప్తాడు బైపాస్, ఆకుతోటపల్లి, సంజీవపురం శివారు వరకు సీఎం జగన్ యాత్ర కొనసాగింది. అనంతపురం జిల్లాలోని సంజీవపురం శివారులో ఈ రాత్రి బస చేస్తున్నారు సీఎం జగన్. నాలుగో రోజు మొత్తం 102 కిలోమీటర్ల దూరం కొనసాగింది మేమంతా సిద్ధం యాత్ర.

## హైలైట్స్


### తెలంగాణ జిల్లాల్లో రెండురోజులు వడగాలులు.



### హెచ్చరించిన వాతావరణశాఖ

తెలంగాణలో ఎండలు దంచికొడుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. మార్చిలోనే ఎండలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. సాధారణం కన్నా మూడు డిగ్రీలు అత్యధికంగా ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ఉదయం నుంచే మాడుపగిలేలా ఎండలు దంచికొడుతుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఇక రాగల మూడురోజుల పాటు వడగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, జిల్లాల్లో రాత్రిళ్లు వేడిగా ఉంటుందని తెలిపింది. ఏప్రిల్ ఒకటిన ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, కామారెడ్డి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వడగాలులు వీస్తాయని హెచ్చరించింది.పలు జిల్లాల్లో రాత్రిళ్లు ఉష్ణోగ్రతలు ఉండడంతో వేడిగా ఉంటుందని తెలిపింది. ఏప్రిల్ 2న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, కామారెడ్డి, నారాయణపేట, జోగులాంబ గద్వాలలో అక్కడక్కడ వేడిగాలులు వీచే అవకాశం ఉంటుందని తెలిపింది.

### తమిళనాడు సీఎం స్టాలిన్‌తో నటుడు కమల్ హాసన్ భేటీ



తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే పార్టీ అధినేత ఎంకే స్టాలిన్‌తో ప్రముఖ నటుడు, మక్కల్ నీది మైయమ్ పార్టీ అధ్యక్షుడు కమల్ హాసన్ భేటీ అయ్యారు. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి వీరి మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది.కొన్ని రోజుల క్రితమే సీఎం స్టాలిన్ కుమారుడు ఉధయనిధి స్టాలిన్‌తో కమల్ హాసన్, ఆయన పార్టీ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఆ భేటీ అనంతరం కమల్ హాసన్ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేయడం లేదని ప్రకటించారు. అన్ని స్థానాల్లో డీఎంకే పార్టీకే తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని చెప్పారు.

### క్రిస్టోఫర్ నోలన్‌కు నైట్‌వుడ్

లండన్: ప్రముఖ ఫిల్మ్ డైరెక్టర్ క్రిస్టోఫర్ నోలన్ ను బ్రిటీష్ ప్రభుత్వం



నైట్‌వుడ్‌తో సత్కరించనున్నది. ఈ ఏడాది నోలన్ తీసిన ఓపెన్‌హైమర్ చిత్రానికి ఆస్కార్ అవార్డులు దక్కిన విషయం తెలిసిందే. క్రిస్టోఫర్ నోలన్ భార్య, ఫిల్మ్ ప్రొడ్యూసర్ ఎమ్మా థామస్‌ను కూడా డేమ్‌వుడ్‌తో సత్కరించనున్నారు. ప్రభుత్వ పురస్కారాలు అందుకోనున్న వ్యక్తుల జాబితాను గురువారం బ్రిటీష్ ప్రభుత్వం వెల్లడించింది. ఆ జాబితాను ప్రధాని రిషి సునాక్ ప్రతిపాదించారు. ఆ లిస్టులో కన్జర్వేటివ్ నేతలతో పాటు టెక్ పరిశ్రమ లీడర్లు కూడా ఉన్నారు.క్రిస్టోఫర్ నోలన్ కొత్తగా తీసిన ఓపెన్‌హైమర్ చిత్రానికి ఏడు అకాడమీ అవార్డులు దక్కాయి. బెస్ట్ పిక్చర్ ట్రోఫీతో పాటు బెస్ట్ డైరెక్టర్ అవార్డు కూడా దక్కింది. ఇంటర్‌స్టెల్లార్, ఇన్‌సెప్షన్, డంకిర్క్, బ్యాట్‌మన్ సిరీస్‌ను నోలన్ తీశారు. ఓపెన్‌హైమర్‌కు నోలన్ స్క్రీన్‌ప్లే రాశారు. థామస్‌తో కలిసి ఆయన ఈ చిత్రాన్ని నిర్మించారు.

# శ్రీశ్రీశ్రీ బాల ఆంజనేయా రామలింగేశ్వర స్వామి గణపతి ప్రత్యేక శనైశ్చర ధ్వజప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్, మార్చి 30 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ రింగ్ రోడ్డు శ్రీశ్రీశ్రీ జగద్గురువులు ఆది శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాదీశ్వరులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి మహాస్వామి యంత్ర ప్రతిష్ట మహోత్సవ ప్రత్యేక పూజలలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ మాముదాల పాండురంగ శర్మ ,బ్రహ్మ శ్రీ డాక్టర్ మాముదాల శ్రీకాంత శర్మ తదితరులు పాల్గోన్నారు.



# మత సామరాస్యానికి ప్రతీక ఇఫ్తార్ వేడుకలు : పరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్, మార్చి 30( వాస్తవ తెలంగాణ ):రంజాన్ వేడుకలు మత సామరాస్యానికి ప్రతీకగా నిలుస్తాయని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ ఓల్డ్ విలేజ్ లో కూతుబ్షాహీ మజ్జీద్ లో మజీద్ కమిటీ ఇచ్చిన ఈఫ్తార్ విందు లో పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా కుల, మతా లకతీతంగా ప్రతి ఒక్కరు ఇఫ్తార్ వేడుకలు జరుపుకోవడం అభినందనీయమ న్నారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు అనందోత్సవాలతో వేడుక లు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అజ్జు, అస్లాం,కాజా, అల్లా బాషా,మౌలాది,అష్రాఫ్,మోహుమాద్ ఖాసీం,ఆస్త్రాల్,అన్వర్, అసిఫ్, త్రైసీన్, వహీద్,మౌలానా, ఇబ్రహీం,తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో ఎగిరేది కాషాయ జెండానే: ఈటెల రాజేందర్





**ప్రతి చోట, ప్రతి నోట కమలం పాటే: ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్**
**-మూడోసారి మోడీ ప్రధాని కావడం ఖాయం**

రామంతపూర్, మార్చి 30( వాస్తవ తెలంగాణ): పార్లమెంటు ఎన్నికలలో మల్కాజిగిరిలో గెలిచేది ఎగిరేది కాషాయ జెండానే నని మల్కాజ్ గిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. శుక్రవారం రాత్రి మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలో వున్న ఉప్పల్ నియోజకవర్గ నాయకులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తల సమ్మేళనం రామంతాపూర్ లోని లింగారెడ్డి గార్డెన్‌లో జరిగింది. కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి ఈటెల రాజేందర్, ఉప్పల్ మాజీ శాసన సభ్యుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచంద్రరావు ముఖ్య అతిధులుగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమం ఉప్పల్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ దేవసాని బాల చందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ఈ రోజు దేశం ఇంత ముందంజలో వుందంటే, అంతర్జాతీయ స్థాయిలో శాసించే స్థానంలో వున్నామంటే అందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కారణమన్నారు. మూడోసారి కేంద్రంలో గతం కన్నా ఎక్కువ మెజారిటీతో400 సీట్లతో బిజెపి రికార్డు గెలుపు ఖాయమన్నారు. బిజేపికి కార్యకర్తలే పెద్ద బలమన్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా, నిస్వార్థ పూరితంగా పార్టీ కోసం పని చేసే నాయకులు కేవలం ఒక్క బిజేపిలోనే వుంటారని ఈటెల అన్నారు. దేశం కోసం ధర్మం కోసం పని చేసే గొప్ప యంత్రాంగం బిజేపి సొంతమని కొనియాడారు. నాయకులుగా మేము తిరగలేని ప్రతి గడపకు ఒకటికి నాలుగుసార్లు ప్రజల వద్దకు వెళ్ళి ప్రచారం చేస్తున్న కార్యకర్తల సేవలు ఎంతో గొప్పగా వున్నాయన్నారు. వాళ్ల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని అన్నారు. అంతేకాదు బిజేపిలో పని చేస్తున్నందుకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించమని గత ప్రభుత్వం, ఇప్పుటి ప్రభుత్వం అంటున్నా, వేధిస్తున్నా లెక్క చేయని గుండె ధైర్యం బిజేపి కార్యకర్తల సొంతమని ఈటెల కొనియాడారు. తాను ప్రచారంలో భాగంగా ఎక్కడికి వెళ్ళినా ప్రజలు ఎంతో సాదరంగా ఆహ్వానిస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమ కారుడిగా, కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పని చేసిన రోజులు ప్రజలు మర్చిపోలేదు. అందుకే ఎక్కడికి వెళ్లినా నన్ను గెలిపించుకోవడం మా కర్తవ్యం అని ప్రజలు ఇస్తున్న భరోసా కొండంత బలాన్నిస్తుందన్నారు. మల్కాజిగిరి గిరి పార్లమెంటు ఎన్నికలలో తనను ఆశీర్వదించి గెలిపించాలని ఈటెల రాజేందర్ ప్రజలను కోరారు. అనంతరం ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో ఎవరి నోట విన్నా కమలం పాటే వినిపిస్తుందన్నారు. ప్రతి చోట కమలమే వికసిస్తుందని చెప్పారు. మల్కాజిగిరిలో బిజేపి జెండా ఎగురుతుందన్నారు. ఈటెల రాజేందర్ గెలుపు ఖాయమని చెప్పారు. తెలంగాణలో బిఆర్ఎస్ కు కాలం చెల్లిందని ప్రభాకర్ అన్నారు. నమ్మినందుకు ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్ పని కూడా పార్లమెంటు ఎన్నికలలో ఖతవ-హౌతుందన్నారు. మల్కాజిగిరిలో వికసించేది కమలమే అని కార్యకర్తల హర్షద్వానాల మధ్య చెప్పారు. మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థిగా ఈటెల రాజేందర్ పేరు ప్రకటించగానే బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల గుండెల్లో రైళ్ళు పరిగెత్తాయని ప్రభాకర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ కారుడిగా ప్రజల గుండెల్లో వున్న నాయకుడు ఈటెల రాజేందర్ అని కొనియాడారు. కేసిఆర్ గుండెల్లో నిద్రపోయిన నాయకుడు ఈటెల రాజేందర్ అని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి, శ్రామిక, పీడిత, కార్మిక వర్గాలకు అండగా నిలిచిన నాయకుడు ఈటెల రాజేందర్ అని చెప్పారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కోసం నిరంతరం తపిస్తూ, పోరాటం చేసే ఈటెల రాజేందర్ ను గెలిపించుకోవడం మన బాధ్యత అని ప్రభాకర్ అన్నారు. గత



ఎన్నికలలో గెలిచిన రేవంత్ రెడ్డి కనీసం మల్కాజిగిరి ప్రజల ఐదు పనులు చేయలేదని, కనీసం జనం ముందుకు ఐదు రోజులు కూడా రాలేదని ఆరోపించారు. ఇప్పుడు ఎక్కడో వుండే సునీత మహేందర్ రెడ్డిని నిలబెట్టి రేవంత్ రెడ్డి మొహం చాటేసుకున్నాడు. అది చాలు బిజేపి గెలుపును తేల్చేయడానికి అని ప్రభాకర్ చెప్పారు. బిఆర్ఎస్ ఉనికి ప్రశ్నార్థకమైందని ప్రజల్లో ఎప్పుడూ వున్నది, వుండేది ఒక్క బిజేపి మాత్రమే అని ప్రభాకర్ అన్నారు. ఈటెల రాజేందర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని ప్రభాకర్ కోరారు. ఈ సమ్మేళనంలో గోలి మధుసూదన్ రెడ్డి, ఆర్ కె శ్రీనివాస్, అంపాల పద్మా రెడ్డి, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, ఎం సతీష్ కుమార్, రవి నాయక్, గొరిగే కృష్ణ, సుమారు 2 వేల మంది బిజేపి నాయకులు, బూత్ కమిటీ బాధ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# రన్ ఫర్ జీసస్ ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







కుషాయిగూడ, మార్చి 30( వాస్తవ తెలంగాణ ): కుషాయిగూడ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధర్వ్యం లో రన్ ఫర్ జీసస్ రాలీ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి గారు హాజరై జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ క్రైస్తవుల పక్షముగా ఉండి వారికి ఏ సమస్య వచ్చినా వారికి సహాయ పడతానని పేర్కొన్నారు. కె.పీ.ఎఫ్, టీమ్ ని అభినందించి ఇంత చక్కాగా కార్యక్రమం నిర్వహించిన కె.పీ.ఎఫ్, ప్రెసిడెంట్. రెవ. సరిళ్ళ రాజు , టీమ్, సిస్టర్ జ్యోతీ , పాస్టర్. జాన్ కెనడి పాస్టర్. ఉదయ్ , ఏసురత్నం , సుదర్శన్ ,శామ్ , రమేష్

# ఇషా డెంటల్ క్లినిక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి





ఉప్పల్ , మార్చి 30( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ మెయిన్ రోడ్ శ్రీరామ టెంపుల్ దగ్గర ఇషా డెంటల్ క్లినిక్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దంతాలకు సంబందించి ఎటువంటి సమస్యలు చిగుళ్ల వ్యాధి ,దంత సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. అనంతరం డాక్టర్ ప్రత్యూష ఐలేష్ గౌడ్ మాట్లాడుతూ అధునాతన దంత వైద్య పరికరాలతో సరికొత్త క్లినిక్ ప్రారంభించినట్లు తెలిపారు. అతి తక్కువ ధరలకు..రూట్ కెనాల్ శాశ్వత దంతాల అమరిక జ్ఞాన దంతాలు తొలగింపు తమ ప్రత్యేకతలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూష ఐలేష్ గౌడ్, లింగాల ఐలేష్ గౌడ్ ,యం.శ్రీనివాస్ ,బి.అర్జున్ గౌడ్ ,ఆకుల మహేందర్ ,జిట్టా కిషోర్ ,గోరిగె ఐలేష్ ,సాయి రెడ్డి ,పి.ప్రవీణ్ ,కొత్త సంతోష్ ,సాయి గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

# యేసు క్రీస్తు పునరుత్థానం నిత్యజీవముకు దృశ్యం



**-రన్ ఫర్ జీసస్ ర్యాలీలో కార్డినల్ బిషప్ పూల ఆంథోనీ,**





సికింద్రాబాద్, మార్చి 30( వాస్తవ తెలంగాణ ): ప్రపంచ ప్రఖ్యాత క్రైస్తవ మత పండుగ గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగల నేపథ్యంలో గత 15 సంవత్సరాల నుండి ప్రతిష్టాత్మకంగా క్రిస్టియన్ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో ఫెడరేషన్ తెలుగు చర్చెస్, అన్ని డినామినేషన్ , ఇండిపెండెంట్, చర్చిల సహకారంతో ఆరాధన టివి నిర్వహిస్తున్న రన్ ఫర్ జీసస్ ర్యాలీని సికింద్రాబాద్ లోని సెయింట్ మేరీ బసిలికా చర్చిలో రోమన్ కాథలిక్ చర్చి కార్డినల్ బిషప్ పూల ఆంథోనీ జెండా ఊపి ప్రారంభించారు. యేసు క్రీస్తు ప్రభువు మానవాళి పాప పరిహారం , శాపవిమోచన కొరకు భూలోకానికి మానవునిగ జన్మించిన యేసు క్రీస్తు ప్రభువు తన 33వ యేట ధర్మశాస్త్ర గ్రంథంలో వ్రాయబడిన ప్రకారము కల్వరి సిలువపై ప్రాణ త్యాగం చేసి గుడ్ ఫ్రైడే రోజున మరణించి, తిరిగి 3 రోజు ఈస్టర్ ఆదివారం పునరుత్థానం చెంది సమాదినుండి సజీవుడిగ లేచారు.ఆ సంఘటనల జ్ఞాపకార్థం ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు వేడుకలు జరుపుకుంటారని పాల్ దేవప్రియం పుల్లా తెలిపారు. సికింద్రాబాద్ సెయింట్ మేరీ బసిలికా చర్చి, ప్యాట్నీ, ట్యాంక్ బండ్ మీదుగా అబిడ్స్ సెయింట్ జార్జియస్ స్కూలు వరకు జరిగిన రన్ ఫర్ జీసస్ ర్యాలీలో మెథడిస్ట్ బిషప్ ఎం ఎ డానియల్, థెరిస్సా పాల్, పాల్ దేవప్రియం , ఉషా పాల్, రెవ మోహన్ బాబు, డా చిరంజీవి, బిషప్ విల్సన్ సింగం, రెవ రాజ ఏబేల్, దీపక్ జాన్, క్రైస్తవులు, పాస్టర్లు యువత వేలాదిమంది ర్యాలీ పాల్గొన్నారని పాల్ దేవప్రియం తెలిపారు.

# ఆరు నెలలుగా మూతపడ్డ ఉప్పల్ కల్లుగీత కార్మిక సంఘం సొసైటీని తెరవాలి




**-మల్కాజ్గిరి ఎక్సైజ్ ఈఎస్ కు వినతి పత్రం అందజేసిన సభ్యులు పంజాల శ్రవణ్ గౌడ్, సురేష్ గౌడ్**

**ఉప్పల్, మార్చి 30 ( వాస్తవ తెలంగాణ ):**ఉప్పల్ కల్లుగీత కార్మిక సంఘం సొసైటీ మూతపడి ఆరు నెలలు గడుస్తున్న పట్టించుకోని స్థానిక ఉప్పల్ గౌడ కులస్తులు పట్టించుకోవడంలేదని సొసైటీ సభ్యులు పంజాల శ్రవణ్ గౌడ్, మీనంపల్లి సురేష్ గౌడ్ లు ఆరోపించారు. కల్లుగీత కార్మిక సంఘం సొసైటీని తెరిపించాలని కోరుతూ శనివారం మల్కాజ్గిరి ఎక్సైజ్ సూపరిండెంట్ నవీన్ ను పంజాల శ్రవణ్ గౌడ్, మీనం పెల్లి సురేష్ గౌడ్ లు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొసైటీ లో పనిచేస్తున్న పేద కార్మికులు ఆధారపడ్డ ముసలి వాళ్లు సొసైటీ మీద ఆధారపడ్డ గౌడ వితంతులు, తల్లిదండ్రులు లేని గౌడ బిడ్డలు, చాపలు, గుడాలు, మురుకులు పాపడాలు అమ్ముకునే వాళ్ళు గత 25 సంవత్సరాల నుండి సొసైటీ మీద ఆధారపడ్డ పేద బ్రతుకు జీవులు వారందరి సొసైటీని తెరిచి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీదవాళ్లు చిన్న చిన్న స్థాయి వాళ్ళు 100, 50 రూపాయలు మీద ఆధారపడ్డ గౌడ బిడ్డలు వాళ్లకు ఒక ఆధారం ఉప్పల్ గౌడ సొసైటీ అని పేర్కొన్నారు. షుగరు బిపి లతో చాలా ఇబ్బంది పడుతున్న గౌడ బిడ్డలు పెద్దవాళ్లు వాళ్లందర్నీ దృష్టిలో పెట్టుకొని వారి గురించి మనం ఆలోచిద్దాం మనందరం ఒక్కటి అనే సంకేతం సమాజానికి ఇద్దామని వెల్లడించారు. గౌడ పెద్దలు ఇందులో ఎలాంటి రాజకీయం లేదని వారు స్పష్టం చేశారు.

## 140 గంజాయి మొక్కలు ధ్వంసం చేసిన అధికారులు

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా. సదాశివ్పేట్ మండల్ తంగడపల్లి గ్రామంలో గంజాయి సాగును ఎక్సైజ్ ఎన్ఫోర్మె%శీ%ట్ అధికారులు శుక్రవారం గుర్తించారు 140 గంజాయి మొక్కలు ధ్వంసం చేశారు గంజాయి మొక్కలు సాగు చేస-్తున్న రమేష్ ను అరెస్టు చేశారు ఎవరైనా గంజాయి సాగు చేసే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు కార్య క్షేమతి ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు



## ముగిసిన పదవ తరగతి పరీక్షలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : సంగారెడ్డి జిల్లాలో పదవ తరగతి పరీక్షలు శనివారంతో ముగిసాయి. జిల్లావ్యాప్తంగా చివరి రోజు 21 23 మంది విద్యార్థులు పరీక్షలను రాశారు. జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు సంగారెడ్డి లోని పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లావ్యాప్తంగా పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు డీఈవో తెలిపారు ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి 18 సెంటర్లలో ఒకేషనల్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు.

## సంగారెడ్డిలో ఈస్టర్ పర్వదినం సందర్భంగా క్రైస్తవుల ర్యాలీ

సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి పట్టణంలో ఈస్టర్ పండుగ పర్వదినం పురస్కరించుకొని పట్టణంలో యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం పాత బస్టాండ్ నుంచి సిఎస్ఐ చర్చి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సి ఎస్ ఐ చర్చిలో నిర్వహించిన కార్యక్రమానికి టీజీఐసీ చైర్మన్ నిర్మలారెడ్డి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. క్రైస్తవులు ప్రతి సంవత్సరం చేసుకునే ఈస్టర్ పండగను ప్రార్థనలు చేసుకుంటూ ర్యాలీలో పాల్గొంటారని వివరించారు. క్రైస్తవులకు గుడ్ ఫ్రైడే అంటే ఈస్టర్ పర్వదిన పండుగలను సంతోషంగా చేసుకుంటారని తెలిపారు. ర్యాలీలో చిన్నారుల ఆటపాటలతో ముత్రాలతో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి అనంతకృష్ణ పాల్గొన్నారు.



## రఘునందన్ రావు పై ఎన్నికల అధికారికి ఫిర్యాదు

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :మాజీ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మెదక్ టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి లపై మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు చేసిన వ్యాఖ్యలపై ఎన్నికల కమిషనర్ కు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఫిర్యాదు చేశారు. హైదరాబాదులోని ఈసీ కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రఘునందన్ రావు పై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజుకు ఫిర్యాదు చేశారు. పౌరుష పదజాలంతో నియమవలని ఉల్లంఘించారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి రఘునందన్ రావు అలా మాట్లాడడం సరైనది కాదని వికాస్ రాజుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసాల బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా:

సదాశివపేట పట్టణంలో. శ్రీకృష్ణ నగర్ కాలనీ పంచముఖ ఆంజనే-య గణపతి శివలింగం నంది నవగ్రహ నాగదేవత ధ్వజస్తంభము ప్రతిష్ఠోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిసి చైర్మన్ నిర్మల డి శ్రీశ్రీ వైరాగ్య శిఖమని అవధూత గిరి మహారాజ్ శ్రీ.శివచార్య మహాస్వామి. హిరేమఠం ధనసరి శ్రీశ్రీ శివయోగి శివచార్య మ-ంస్వామి కోటి బిల్లేశ్వర మఠం తంగడిపల్లి శ్రీ శ్రీ మఠం రాచయ్యస్వామి రాజయోగి పీఠం రంజోల్ కార్యక్రమంలో . కార్యకర్తలు గ్రామ ప్రజలు యూత్ పాల్గొన్న వేణుమాధవ్ నెమలికొండ. కౌన్సిల.రవికుమార్ పాల్గొన్నారు

## శ్రీ పంచముఖ హనుమాన్ మందిరం శ్రీకృష్ణ నగర్ కాలనీ

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా సదాశివపేట మాన్ మందిర్ ఆలయ కమిటీ అధ్యక్షులు నాగుల విజయకుమార్, మున్సిపల్ కౌన్సిలర్ గుండు రవి, గౌరవ అధ్యక్షులు సగ్గం రాములు, కోశాధికారి భూస శేఖర్ , సభ్యులు నక్క గణేష్, గురుగుల నాగరాజు , మంబిగారి ఆంజనేయులు, గుండు బిక్షపతి సగ్గం ప్రభాకర్, దుబాయ్ చిన్న, బోయిని జగదీశ్వర్ దోమకొండ రమేష.తదితరులు పాల్గొన్నారు.





## ఆలయంలో 4వ దాతల మహా అన్నదానం

గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం లోని ప్రసిద్ధ శైవ క్షేత్రం బొంతపల్లి వీరభద్ర స్వామి నవహ్నిక బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభమవుతున్న సందర్భంగా ఈనెల 4వ తేదీన స్వామివారి కల్యాణానికి బొంతపల్లి వర్తక సంఘం అధ్యక్షుడు మానస బాలరాజ్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని గత సంవత్సరాలుగా నిర్విరామంగా నిర్వహిస్తూ వస-్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో కళ్యాణంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని దాతలు కోరారు.

## విద్యకు దూరమైతున్న లక్ష్మీ నగర్ కాలనీ చిన్నారులు

**జిల్లా కలెక్టర్ గారు మా పిల్లల భవిష్యత్తు బాగు చేయండి**
**దాతలు ఎవరైనా ఉంటే ఈ చిన్నారులను చదివించాలని కాలనీవాసుల ఆవేదన**



వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి పవన్ :సంగారెడ్డి పట్టణం కంది గ్రామంలో ఉన్నటువంటి లక్ష్మీ నగర్ కాలనీలో ఎంతోమంది చిన్నారులు విద్యకు దూరమైతున్నారు ఇలాంటి చిన్నారులను ఎవరైనా దాతలు గుర్తించి చదివించాలని జిల్లా అధ్యక్షులు రామ్ జోష్ హనుమంతు కోరుకుంటున్నారు చిన్నారుల తల్లిదండ్రులకు చదివించే స్తోమత లేకపోవడంతో ఎంతోమంది చిన్నారులు చదవలేక ఇంటి దగ్గరే ఉండే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లా కలెక్టర్ శ్రద్ధ తీసుకొని మా పిల్లలను చదివించాలని కాలనీ పెద్దలు కోరుకుంటున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం మా చిన్నారుల పట్ల శ్రద్ధ తీసుకొని చదివిస్తారని ఆశతో ఎదురుచూస్తున్నారు ఇప్పటికైనా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ స్పందించి మా పిల్లల భవిష్యత్తు బాగు చేయాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు ఎలక్షన్స్ వచ్చినప్పుడే లీడర్లు సర్పంచులు ఎమ్మెల్యేలు వచ్చి మాట్లాడి ఓట్లు వేయించుకున్నాడమే తప్ప మాకు చేసింది ఏమి లేదని ఆవేదన చెందుతున్నారు ఇప్పటికైనా మా కాలనీలో మమ్మల్ని గుర్తించి మా పిల్లల భవిష్యత్తు బాగు చేయాలని కాలనీ పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## కాజీపల్లిలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఖాజిపల్లి సర్వేనెంబర్ 181లో అక్రమ నిర్మాణాలను రెవె-న్యూ అధికారులు కూల్చివేశారు. శనివారం తాసిల్దార్ రవికుమార్ ఆదేశాల మేరకు ఆర్ఐ జయప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో సిబ్బంది జెసిబి లతో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను కూల్చివేయించారు. అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## ఆస్తి పన్ను చెల్లించని పరిశ్రమలపై చర్యలు



జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను వసూళ్లలో వేగం పెంచారు. శనివారం పారిశ్రామిక వాడలోని ఆస్తి పన్ను బకాయిలు చెల్లించని సుజనా స్టీల్ పరిశ్రమను మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆర్వో శ్రీధర్ ఆధ్వర్యంలో సిబ్బంది సీజ్ చేశారు. పన్ను చెల్లించని పరిశ్రమలకు నోటీసులు జారీ చేసి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు హాస్టళ్ళ నుంచి ఇళ్లకు పయనం




జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారం మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శనివారంతో ప్రశాంతంగా ముగిశాయి. ముఖ్యమైన పరీక్షలన్నీ విద్యార్థుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. పరీక్ష అనంతరం కేంద్రాల నుంచి బయటకు రాగానే విద్యార్థులు కేరింతలు కొట్టారు. తమ చేతుల్లోని పేపర్లను ముక్కలుగా చించి రోడ్లపై చల్లారు. గురుకుల హాస్టళ్లలో ఉండి చదువుకుంటున్న విద్యార్థులు లగేజీ సర్దుకొని తల్లిదండ్రులతో తమ సొంత గ్రామాలకు పయనమయ్యారు.

## సంగారెడ్డి పట్టణంలోని హనుమాన్ మందిరంలో వేడుకలు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి పట్టణంలో బ్రాహ్మణవాడలోని నట్టి హనుమాన్ దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ అర్చకులు శివ శర్మ ఆధ్వర్యంలో హనుమంతుడికి సాహిత అభిషేకాలు పూజ కార్యక్రమాలను జరిపించారు. తమలపాకులతో ప్రత్యేక పూజ కార్యక్రమాలను చేశారు పట్టణంలోని పెద్దలు స్త్రీలు ఆడబిడ్డలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు తదుపరి తీర్థప్రసాదాలు తీసుకొని జై శ్రీరామ్ జై శ్రీరామ్ అన్నారు.



## స్పందించిన అధికారులు అక్రమ మట్టి తవ్వకాలపై ప్రత్యేక నిఘా



తూప్రాన్ వాస్తవ తెలంగాణా న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు వెంకటాపూర్ పిటి గ్రామ శివారులో ప్రభుత్వ భూమి లో రాత్రి వేళలో అక్రమ మట్టి తవ్వకాలపై తూప్రాన్ డిప్యూటీ ఎమ్మార్వో ప్రభుదాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజు లు ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు ప్రభుత్వానికి చెందిన సర్వేనెంబర్ 164, 165, 166 లలో మట్టి తవ్వకాలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు ప్రభుత్వ స్థలంపై సర్వే నిర్వహిస్తామని ఆయన తెలిపారు, ప్రభుత్వ సెలవు దినాలలో రాత్రివేళలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నట్లు ఇక్కడ గుంతల ద్వారా తెలుస్తుందని దీనిపై ప్రత్యేకంగా టీం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు, అక్రమా మట్టి తవ్వకాలపై గ్రామస్తులు నిగ ఉంచాలని రాత్రివేళ మట్టి తవ్వకాలు జరిగినట్లయితే వెంటనే తమకు కానీ పోలీసులు గాని వెంటనే సమాచారం ఇవ్వాలని గ్రామస్తులను కోరారు, తూప్రాన్ ,మండల పరిధిలో ఎక్కడైనా ఎవరైనా అక్రమ మట్టి కార్యకలాపాలను కొనసాగిస్తే సంబంధించిన వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దాని వెనకాల ఎంత పెద్ద వారు ఉన్నా సరే ఉపేక్షించేది లేదని తక్షణమే మట్టి వ్యాపారాలను మానుకోవాలని డిప్యూటీ ఎమ్మార్వో ప్రభుదాస్ మరియు ఆర్ ఐ నాగరాజులు తెలిపారు.

## ఉమ్మడి జిల్లా మెదక్ పార్లమెంట్లో యువత అదే కీలకం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో యువత ఓట్లే ఆయా పార్టీలకు కీలకంగా మా-రనున్నాయి. మెదక్ లోకసభ స్థానంలో మొత్తం 18 లక్షల 19397 మంది ఓటర్లు ఉండగా. అందులో 39 ఏళ్ల లోపు వారే 9,52,583 మంది ఉన్నారు. ఈ దబా ఎన్నికల్లో 18-19 ఏళ్ల వయసున్న యువ ఓటర్లు 53,458 మంది కొత్త ఓటు హక్కును పొందారు ఏప్రిల్ 15 వరకు నూతన ఓటర్లు నమోదు చేసుకుని వెలుసుబాటు ఉన్నది కాబట్టి యువ ఓటర్లు ఇంకా ఎక్కువ పెరగడం యువ ఓటర్లు పెరగడంతో మెదక్ పార్లమెంట్లో యువతది కీలకం కానున్నదని విశ్లేషకులు తెలుపుచున్నారు చాన్స్ ఉండటంతో ఓటు నమోదు చేసుకుంటున్నారు.

## పార్లమెంట్ ఎన్నికలకు అన్ని పార్టీలు సహకరించాలి



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి అన్నారు సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పార్టీల సభలు సమావేశాలు, ర్యాలీలకు వివిధ యాప్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. అలా చేయని యెడల ఏ పార్టీ వారైనా పర్మిషన్ లేకుండా సభలు సమావేశాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నెల్లూరులో ఐటి సెజ్ ఏర్పాటు చేస్తాం

**విజయసాయి రెడ్డి హామీ**

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో నెల్లూరులో ఐటీ సెజ్ ఏర్పాటుకు కృషి చేస్తామని, మౌలిక వసతులు కల్పించడం ద్వారా రాష్ట్రంలో ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ రంగం అభివృద్ధి సాధ్యపడుతుందని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నారు. శనివారం నెల్లూరులోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐటీ విభాగం సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రం రెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి మాట్లాడుతూ నెల్లూరులో సహజ వనరులైన నది, సముద్రం, కొండ ప్రాంతం ఉన్నాయని, వీటిని టూరిజం కింద అభివృద్ధి చేయడం ద్వారా అలాగే హోటల్లు అభివృద్ధి, మిగతా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రంలో ద్వితీయ శ్రేణి నగరాల్లో ఐటీ సంస్థల ఏర్పాటును ఆకర్షించవచ్చని అన్నారు. హైదరాబాద్ లో ఐటీ రంగం అభివృద్ధికి మూల కారకుడు నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి అయితే తప్పుడు ప్రచారంతో ఆ ఘనత చంద్రబాబు తన ఖాతాలో వేసుకున్నాడని అన్నారు. విశాఖపట్నంలో ఐటీ రంగం అభివృద్ధి చేసేందుకు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఎంతగానో కృషి చేశారని, రాష్ట్ర విభజన అనంతరం అధికారంలోకి వచ్చిన చంద్రబాబు విశాఖలో ఐటీ అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యం చేశారని అన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన తరువాత జగన్మోహన్ రెడ్డి విశాఖలో ఐటీ రంగ అభివృద్ధి చేశారని అన్నారు. దేశాభివృద్ధికి జీడీపీ, జీవీఏ, తలసరి ఆదాయం కొలమానంగా పరిగణిస్తారని, దేశాభివృద్ధిలో (జీడీపీ) సేవారంగం వాటా 53%, పారిశ్రామిక రంగం వాటా 28% అలాగే వ్యవసాయం రంగం నుంచి 19% అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఐటీ రంగం అభివృద్ధి కేవలం జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని, ఈ మేరకు ఆయన్ను తిరిగి మరోమారు ముఖ్యమంత్రి చేసేందుకు పార్టీ ఐటీ విభాగం సభ్యులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. అంతకు ముందు పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మంచి చేసే వైఎస్సార్సీపీని మరోమారు అధికారంలోకి తెచ్చేందుకు ఐటీ విభాగం సభ్యులు తమ వంతు సహకారం అందించాలని కోరారు. 14 సంవత్సరాల పాలనతో చంద్రబాబు చెప్పినవన్నీ అబద్ధాలేనని అన్నారు. చంద్రబాబు అన్ని పార్టీలతోనూ చేతులు కలుపుతాడని, అయనకు సిద్దాంతాలు ఉండవని అన్నారు. పథకాల ద్వారా రాష్ట్రాన్ని శ్రీలంక చేస్తున్నారని ఆరోపించి ఇప్పుడు అవే పథకాలు కొనసాగి-స్తామని చంద్రబాబు హామీ ఇవ్వడం విడ్డూరంగా, ఆయన దిగజారుడు రాజకీయాలకు అద్దం పడుతోందని అన్నారు. ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రం రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు, విద్య, వైద్యంపై ఖర్చు చేయడం ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రజల తలసరి ఆదాయం పెంచారని, ఉచిత పథకాలు కావని ప్రజలకు తెలియజేయాలని కోరారు. రానున్న 10 ఏళ్లలో







ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే నంబర్ 1 స్థానానికి చేరుకుంటుందని అన్నారు. గొప్ప విజన్ కల్గిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మరో 10 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా కొనసాగించాల్సిన బాధ్యత రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ మాట్లాడుతూ అతి సామాన్యుడనైన నన్ను ఎమ్మెల్యే గా నిలబెట్టి ప్రోత్సహించిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, ఆయనకు పేదలంటే ప్రేమని అన్నారు. జిల్లాలో నెల్లూరు పార్లమెంట్ స్థానంతో పాటు 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ఐటీ విభాగం అధ్యక్షుడు పోచంరెడ్డి సునీల్ మాట్లాడుతూ నెల్లూరు ఎంపీగా విజయసాయి రెడ్డిని పార్టీ ప్రకటించడంతోనే నెల్లూరు అభివృద్ధికి పునాదులు పడిపోయాయని అన్నారు. ఐటీ విభాగం సభ్యులు ప్రతిపక్షాలు చెబుతున్న అబద్దాల పైన యుద్ధం చేయాలని కోరారు. మండల వారీగా గ్రూపులుగా ఏర్పడి ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ మేరకు ఐటీ సభ్యులందరూ జగన్ఐటీఆర్మీ.కాం లో చేరాలని సూచించారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఐటీ విభాగం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పలు ప్రాంతాలకు చెందిన ఐటీ విభాగం సభ్యులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో బీసిలు కీలకపాత్ర పోషించాలి : వీడియో రిలీజ్ చేసిన విపిఆర్

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):పార్టీ స్థాపించినప్పటి నుండి తెలుగుదేశం బీసిలకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి పాటు పడిందని, త్వరలో జరిగే ఎన్నికల్లో బీసిలు కీలకపాత్ర పోషించి టిడిపి విజయానికి కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. రచయిత మోహన్ రాజు వారి బృందం రూపొందించిన జయహో బీసి వీడియోను శనివారం వారి నివాసంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విడుదల చేశారు. వీడియో మొత్తాన్ని తిలకించి మురళీ మోహన్ రాజు బృందాన్ని అభినందించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర పోషించి తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆనందయ్య తదితరులు పాల్గొన్నారు.





# ఓటు హక్కును స్వేచ్ఛ గా వినియోగించు కోవాలి.




**జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్:**

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): కోవూరు, ఓటు హక్కును స్వేచ్ఛ గా వినియోగించు కోవాలని జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ యువతకు పిలుపునిచ్చారు. స్థానిక కొవూరు లోని గీతాంజలి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ లో ఓటు హక్కు వినియోగంపై సెల్ఫీ పాయింట్ ను జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు హక్కు పై అవగాహన కల్పించడానికి స్వీప్ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సెల్ఫీ పాయింట్ మే11వ తేదీ వరకు ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈఅవకాశాన్ని కొవూరు నియోజక వర్గమ-ంలోని ప్రజలందరూ వినియోగించు కోవాలని ఆయన తెలియజేశారు. కోవూరు లో మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో18 సంవత్సరాల నుండి 21సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు తప్పనిసరి గా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో యువతీ యువకులు ఓటు హక్కు గురించి ప్రతి ఒక్కరు తెలుసుకో వాలన్నారు. యువతీ యువకులు సెల్ఫీ పాయింట్లు వద్ద సెల్ఫీ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రములో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి,స్వీప్ అధికారులు, గీతాంజలి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నలభై వేల మెజారిటీ తో మేకపాటి గెలుపు ఖాయం

**జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్**

ఉదయగిరి మార్చి 30 వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి నియోజకవర్గం వై సి పి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో నలభై వేల ఓట్ల మెజారిటీ తో గెలుపు సాధించటం ఖాయమని జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ గాజుల తాజుద్దీన్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ఈ రాష్ట్రంలో సంక్షేమానికి పెద్దపీట వేశారని ప్రభుత్వ ఫలాలు అందని కుటుంబం ఏది లేదని జగన్మోహన్ రెడ్డి పథకాలే వైసీపీ గెలుపుకు దోహదవ-ంవుతాయని ఆయన అన్నారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయ-సాయిరెడ్డి రెండు లక్షల ఓట్లఆధిక్యం సాధించబోతున్నారని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గముఖ చిత్రం పూర్తి స్థాయిలో మారబోతుందని నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సాగు,తాగునీరు అందించాలన్న సంకల్పంతో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ఉన్నారనిఆయన అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న జనాదరణ చూసి ఓర్వలేని కొందరు వీడియోలు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో పెట్టడం సమంజసం కాదని అన్నారు.



వింజమూరులో జరిగిన తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పర్యటనలో కూడా జనం వెళ్లిపోయారని ఆ విషయం కూడా గుర్తు చేసుకోవాలని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందింది అంటే అది కేవలం మేకపాటి కుటుంబీకుల చొరవతోనే అన్న విషయాన్ని నియోజకవర్గ ప్రజలు ఎప్పుడో గుర్తించారని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు ఏకతాటిపై నిలబడి పార్టీలకు అతీతంగా మేకపాటి గెలుపు కోసం పాటుపడాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



# మాజీ శాసనసభ్యులు కంచర్ల శ్రీహరి నాయుడు ని కలిసిన ఆనం

ఆత్మకూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ కంచర్ల శ్రీహరి నాయుడు ని ఆత్మకూరు మండలంలోని నారంపేటలో వారి నివాసంలో మాజీ మంత్రి వర్యులు, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పాలు రాజకీయ విషయాలలో పై చర్చించారు.

# మద్యం షాపులు తనిఖీ

ఉదయగిరి మార్చి 30 వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి పట్టణంలోని మూడు మద్యం షాపులను శనివారం ఒంగోలు విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు మద్యం షాపుల్లోని నిల్వలు,రికార్డులు, నగదు బ్యాలెన్స్ లను క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచన సలహాలు ఇచ్చారు ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించ రాదని సూచించారు. అదనంగా మద్యం సరఫరా చేయరాదన్నారు ప్రతి వ్యక్తికి మూడు క్వార్టర్లు బాటిళ్లకు మించి మద్యం విక్రయించ రాదని



ప్రభుత్వం సూచించిన సమయం పాటించి విక్రయాలు చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో స్పెషల్ స్పాట్ బృందం సిఐ ఎం వెంకటరెడ్డి

# మూగజీవాల దాహార్తికి నీటి తొట్లు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని పులాయి పల్లె పంచాయతీ పరిధిలో సర్పంచ్ శ్యామలాదేవి కృష్ణారెడ్డి వేసవి కాలంలో మూగజీవాల దాహార్తి తీర్చేందుకు నీటి తొట్లు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు పంచాయితీలోని అన్నం పల్లె గ్రామ డైరెక్టర్ పంపింగ్ స్కీం మెయిన్ పైప్ లైన్ నుంచి తాగునీరు వృధా అవ్వడం గుర్తించారు గ్రామ శివారు ప్రాంతం లో మూగజీవాలను దృష్టిలో ఉంచుకొని మెయిన్ పైపు నుంచి అదనపు పైపులు ఏర్పాటు చేసి తొట్లు నిర్మించి నీరును వృధా కాకుండా తొట్లు నింపుతూ మూగజీవాల దాహార్తిని తీరుస్తున్నారు సర్పంచ్ దంపతులు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు





# ఉదయగిరి సమీక్షకు బొల్లినేని గైర్హాజరు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ప్రజా గళం యాత్ర అనంతరం శుక్రవారం రాత్రి టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు వింజమూరులోనే బస చేశారు ఈ క్రమంలో శనివారం ఉదయం ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని మండల కన్వీనర్లు తదితర నాయకులతో సమీక్ష నిర్వహించారు ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు హాజరు కాలేదని తెలిసింది ఉదయగిరి సీటు దక్కలేదని అసంతృప్తితో ఉన్న బొల్లినేని నిన్న ప్రజా గళం సభకు కూడా డుమ్మా కొట్టారు

# ఉదయగిరిలో ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను ఫ్లేయింగ్ స్క్వాడ్ అధికారులు ఉదయగిరి లోని జన వనరుల శాఖ కార్యాలయ సమీపంలో పట్టుకున్నారు ఉదయగిరి మండలం సున్నం వారి చింతల సమీపంలోని వాగు నుంచి ఇసుక తీసుకు వెళ్తుండగా పట్టుకున్నారు సే బ్ అధికారులకు అప్పగించారు ట్రాక్టర్కు జరిమానా విధించారు



# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలి

**నెల్లూరుజిల్లా ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ప్రజా**



**సేవకుడు వేమిరెడ్డి ఉదయగిరి సేవకుడు కాకర్ల గెలవాలి**
**ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి**

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : అయ్యలారా అక్కలారా తెలుగు తమ్ముల్లారా ఈ విచిత్రం చూశారా.. నా గ్రాప్ బాగా లేదంట, వాళ్లకేదో గ్రాఫ్ ఉన్నట్లు, సజ్జలో, రాగులో తెలియదు గాని వారి మాటలు విని నాలుగు తూర్లు ఎమ్మెల్యేగా గెలిచిన నాకు అన్యాయం చేశారని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. వింజమూరు పట్టణంలో శుక్రవారం ప్రజా చైతన్యం కోసం నిర్వహించిన ప్రజా గళం వేదికపై నుండి మేకపాటి చంద్రశ-ేఖర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి అత్యంత ప్రీతిపా-త్రుడుగా ఉన్న నేను ఆయన దయతో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచాను అన్నారు. తరువాత జరిగిన పరిణామాలు నే పద్యంలో జగన్ కు అండగా నిలిచాను అన్నారు. ఎమ్మెల్యే పదవిని తృణ పాయంగా వదులుకున్నానని తెలిపారు. 2019 ఎన్నికల్లో నేను గెలవడంతోపాటు వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిందని గంపెడు ఆశలతో మెట్ట ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని అనేక సందర్భాల్లో అర్జీలు ఇచ్చిన అవి బుట్ట దాఖలు అయ్యాయని వాపోయారు. వింజమూరు పట్టణానికి ప్రధాన సమస్యగా ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు విషయం సీఎం దృష్టికి తీసుకువెళ్లిన కనుకరించలేదన్నారు. ఇసుక మద్యం మైనింగ్ డ్రగ్స్ వ్యాపారాలు చేసుకుంటూ ప్రజలు బాగోగులు పట్టించుకోకుండా దోచుకోవడం దాచుకోవడం అడిగిన వారిపై కేసులు పెట్టడం ఈ ప్రభుత్వం పనిగా మారిందన్నారు. బటన్ నొక్కడం వల్ల రాష్ట్రం నష్టపోయింది తప్ప ప్రజలకు ఒరిగింది ఏమి లేదన్నారు. నవ్విపోదురు గాక అన్నట్లుగా వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం జరిగిందన్నారు. పది ట్యాంకర్ల నీటిని తీసుకువెళ్లి వాటిని వదిలి ముఖ్యమంత్రి స్థాయిలో జగన్మోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేయడం సిగ్గుచేటు అన్నారు. రాజశేఖర్ రెడ్డి తమ్ముడు సౌమ్యుడు అయినటువంటి వైయస్ వివేకానంద రెడ్డిని పొట్టన పెట్టుకున్నారన్నారు. అధికారం కోసం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నారని ఆ మాటల నమ్మవద్దన్నారు. అనుభవం ఉన్న నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుంది అన్నారు. ఎమ్మెల్సీ ఎలక్షన్లో నేను డబ్బులు తీసుకున్నానని ప్రచారం చేస్తున్నారని నేను డబ్బులు తీసుకోలేదని కాణిపాకం వినాయకుని సాక్షిగా ప్రమాణం చేస్తానన్నారు. తీసుకున్నట్లు ప్రమాణం చేసే వారు ఉంటే రమ్మన్నారు. మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు హయాంలో ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. మాజీ ఎమ్మెల్యే బొల్లినేనితో పాటు మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్ నేను నాతోపాటు కాబోయే ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రజా సేవకుడు పెద్దమనిషి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కలిసి ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్నికల సంగ్రామంలో ఎవరు డబ్బులు ఇచ్చినా తీసుకోండని ఓటు మాత్రం సైకిల్ గుర్తుకు వేయండి అని మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇప్పటికే వైసీపీ అభ్యర్థి గత సంవత్సరం కాలంగా తిరుగుతున్నారని ఆయనకు నాకు వ్యత్యాసం ఇప్పటికే తెలిసి ఉంటుందన్నారు. నేను చేయలేని పనులు అతను వల్ల అసాధ్యమన్నారు. కనుక కల్లబొల్లి మాటల నమ్మక సేవకులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాకర్ల సురేష్ గారిని అత్యంత మెజార్టీతో గెలిపించి ఉదయగిరి కోట పై తెలుగుదేశం జెండాను ఎగర వేద్దాం అన్నారు.

# రేపటి లోగా విశ్రాంత ఉద్యోగులు లైఫ్ సర్టిఫికెట్లు అందించాలి

**సబ్ ట్రెజరీ సీనియర్ అకౌంట్ అధికారి బొమ్మతట్టు శ్రీహరి**

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :రేపటిలోగా విశ్రాంతి ఉద్యోగులు లైఫ్ సర్టిఫికెట్లు ఉదయగిరి లోనే ఉన్న ఉప ఖజానా కార్యాలయానికి అందించాలని సీనియర్ అకౌంటెంట్ బొమ్మ తట్టు శ్రీహరి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా గత నెలాఖరులోగా లైఫ్ సర్టిఫికెట్లు వివిధ కారణాలతో అందించలేదని విశ్రాంతి ఉద్యోగులకు ప్రభుత్వము చివరి అవకాశం కల్పించిందన్నారు ఆదివారం లోపు నేరుగా కార్యాలయానికి వచ్చి లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వవచ్చన్నారు



# ఉదయగిరిలో భానుడి ఎఫెక్ట్



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :సూర్యుడు నిప్పులు కక్కుతుండడంతో ఉదయగిరిలో ప్రజలు కనిపించడం లేదు రోజు-రోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రతకు ప్రజలు బయటకు రావాలంటే జంపుతున్నారు ఏదైనా అవసరం ఉంటే తప్ప మిగిలిన ఇంటి పనులకు ఉదయాన్నే వచ్చి పని ముగించుకుంటున్నారు ప్రధాన రహదారుల్లో వాహనాలు రాకపోకలు 10 గంటలకి పూర్తిగా తగ్గిపోతున్నాయి వాతావరణంలో తేమ శాతం తగ్గిపోయి వేడి విపరీతంగా పెరగడంతో మధ్యాహ్న సమయంలో రోడ్లు

# పేదల అభ్యున్నతి వైఎస్సార్సీపీతోనే :ఎమ్మెల్యే

## మేకపాటి విక్రమ్ రెడ్డి సీయం జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షం



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మేకపాటి...

చేజర్ల (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):పేద వర్గాల అభ్యున్నతితో పాటు రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శనివారం చేజర్ల మండలం గొల్లపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మేకపాటి ప్రజలతో మమేకమై ప్రచారం నిర్వహిస్తూ సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించాలంటూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస-్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్ర సుభిక్షంగా ఉందని అన్నారు. మన ప్రభుత్వ పాలనలో గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ప్రజలకు అందచేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూనే రానున్న రోజుల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కారానికి తీసుకొనున్న చర్యల గురించి వివరించనున్నట్లు తెలిపారు.ఐదు దశాబ్దాలుగా అసైన్ మెంట్ భూములు అనుభవిస్తూ వారికి స్వంతమని చెప్పుకునే హక్కు లేకుండాపోయిందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 20 సంవత్సరాల అసైన్ మెంట్ భూమి హక్కు కలిగిన వారికి శాశ్వత హక్కు కల్పిస్తూ చర్యలు తీసుకున్నారని అన్నారు. అంతేకాక సెంటు భూమి లేని పేదలను గుర్తించి వారికి భూమిని అందచేసే విధంగా పథకాలను రూపొందిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వాల కాలంలో ఇంతటి అభివృద్ధిని ఎప్పుడూ చూడలేదని, ఒక్క గొల్లపల్లి గ్రామాభివృద్దికి రూ. 5. 39 కోట్లు అందచేయడం జరిగిందని అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రూ. 12. 5లక్షలను అభివృద్ధి పనుల కోసం అందచేశామని వివరించారు. చుక్కల భూములు, అసైన్ మెంట్ ఫ్రీ హోల్డ్ కింద 58 మంది రైతుల సమస్యలు పరిష్కరించడం జరిగిందని అన్నారు. రానున్న కాలంలో ఈ గ్రామంలో కమ్యూనిటిహాల్ నిర్మాణం చేపడుతామని అందరికి హామి ఇస్తున్నామని, అదే విధంగా మండలంలో ప్రతి పది పంచాయతీలకు ఒక నూతన కళ్యాణ మండపాన్ని నిర్మాణం చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గొల్లపల్లి గ్రామంలో మిగిలి ఉన్న సిమెంటు రోడ్లు, గ్రావెల్ రోడ్లు, సైడు కాలువల నిర్మాణాలను పూర్తి చేస్తామని అన్నారు. అరంధతీయవాడ, ఎస్టీ కాలనీ వాసుల కోరిన మేరకు శ్మశాన నిర్మాణంతో పాటు పడమటికాలనీలో నూతనంగా ఆలయం ఏర్పాటుకు నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని, అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తున్నామని, రానున్న ఎన్నికలల్లో ప్రజలు సంక్షేమాభివృద్ధి కొనసాగించే జగనన్నకు మరో అవకాశం కల్పించాలని కోరారు. ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మేకపాటి :పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా చేజర్ల జాబియా మసీదులో ముస్లీం సోదరులతో కలసి ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటిచే ముస్లీం మత పెద్దలు, మైనారిటి నాయకులు దువా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక ప్రార్ధనల అనంతరం ఎమ్మెల్యే మేకపాటి ముస్లీంలతో కలసి ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఈ సందర్నంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కఠోర ఉపవాసదీక్షలు ఉన్న ముస్లీం సోదరులతో కలసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఆనందంగా ఉందని, మిగిలిన ఉపవాసదీక్షలను కూడా ముస్లీం సోదరులు ఇదే విధంగా ప్రశాంతంగా పూర్తి చేసేలా చూడాలని ఆ దేవుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# సైకో పాలన పోవాలి మనందరి ప్రభుత్వం రావాలి

## -ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు

వాస్తవ తెలంగాణ న్యూస్ : సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ సైకో పాలన కావాలి మనందరి పరిపాలన రావాలి అని శనివారం తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేటలో జరిగిన సభలో తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉద్దేశించి మాట్లాడారులి ఈ ప్రభుత్వ వచ్చిన తర్వాత 45 లక్షల భవన కార్మికులకు ఇసుక లేకుండా చేశాడని ఇసుకను బ్లాక్లో అమ్ముకుంటున్నారని, రౌడీలకి గుండాలకి ఎమ్మెల్యే టికెట్లు ఇస్తున్నారని ఈ ప్రభుత్వంలో రౌడీయిజం గూండాయిజం ఇసుక మాఫియా భూదందాలు సెటిల్మెంట్లు జరుగుతున్నాయి అని చంద్రబాబు నాయుడు ఎద్దేవా చేశారు. తెదేపా ప్రభుత్వ హయాంలో మన రాష్ట్రానికి ఎన్నో కంపెనీలు తీసుకొచ్చామని కొన్ని కంపెనీలు అయితే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరిగి వెళ్లిపోయా-యని చెప్పారు. ప్రతి ఒక్కరు నేడు



జరగబోయే శాసనసభ ఎన్నికల్లో తెదేపా జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి నెలల విజయ శ్రీ ని గెలిపించుకోవాలని, అలాగే బిజెపి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ నీ గెలిపించుకోవాలని ప్రజల ఉద్దేశించి మాట్లాడారు. ఈ నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ప్రతి సమస్యను నేను తీరుస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు సైకో జగన్ పోవాలి సైకిల్ రావాలి అనే నినాదంతో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపి నాయకుడు చిన్న హజరత్తయ్య అధ్వర్యంలో గొల్లపల్లిలో పర్యటించిన మేకపాటి



**గొల్లపల్లిలో 2 కోట్ల పనులు చేస్తానని గ్రామస్తులకు హామీ**

చేజర్ల మార్చి 30 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) మండలంలోని గొల్లపల్లి గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారంలో బాగంగా ఆత్మకూరు నియోజకవర్గ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి గొల్లపల్లి గ్రామ యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉడతా చిన్న హజరత్తయ్య అధ్వర్యంలో గ్రామంలో పర్యటన చేసారు. ముందుగా గ్రామ వైసిపి నాయకుడు చిన్న హజరత్తయ్య ఎమ్మెల్యేకి శాలువా కప్పి బాణ సంచాలు పేల్చి కార్యకర్తల నడుమ ఘనంగా సత్కరించారు.తరువాత శ్రీ రామాలయ గుడిలో శ్రీరామునికి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం మేకపాటి విక్రమ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గతంలో ఈ గ్రామంలో గడప గడప కార్యక్రమంలో ఇంటింట తిరిగినప్పుడు ఇక్కడ నాయకులు గ్రామంలో ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను నా దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ గ్రామంలో 2 కోట్ల మేర కొన్ని అభివృద్ధి పనులు చేయవలసిన ఆవశ్యకత ఉందని తెలిపారు. కచ్చితంగా రాబోయే రోజులలో ఈ గ్రామంలో ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని ప్రజలకు భరోసాన్ని ఇచ్చారు. అనంతరం ఉడతా చిన్న హజరత్తయ్య నివాసంలో ఆయన కుటుంబ సభ్యులను అందరిని ఆప్యాయంగా పలకరించారు.ఈ కార్యక్రమంలో చేజర్ల మండల నాయకులు తూమాటి విజయ బాస్కర్ రెడ్డి పీర్ల పార్థ సారధి బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి షేక్ మహమ్మద్ రఫీ ఉడతా పుల్లయ్య మాల కొండా రెడ్డి ఒంటేరు సుధీర్ కుమార్ రెడ్డి పూనూరు గణేష్ వైసిపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన “”ప్రొఫెసర్. డాక్టర్’ షేక్ ఖాజా రసూల్

**“అస్సలాము అలైకుం వరహమతుల్లాహి వ బరకాతుహు’**

**ముస్లిం సోదర, సోదరీమణులకు పవిత్ర ‘రంజాన్ మాస’ శుభాకాంక్షలు.**

మర్రిపాడు (ప్రభాకర్ మేకల/వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్):మర్రిపాడు మండలం పడమటి నాయుడు పల్లి గ్రామంలో రంజాన్ సందర్భంగా కఠిన ‘రోజ’” ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులు కు నందవరం గ్రామానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ షేక్ ఖాజా రసూల్ శనివారం ఘనంగా ఇస్తార్ విందు ఏర్పాటు చేశారు.గత మూడు సంవత్సరాలగా ప్రతి యేటా ఉపవాసం చేస్తున్న ముస్లిం సోదరలకు ఇస్తార్ విందు ఏర్పాటు చెయడం పై ప్రొఫెసర్ డాక్టర్ షేక్ ఖాజా రసూల్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ఆధ్యాత్మికంగా ప్రత్యేక ప్రార్ధనలు, కఠిన ‘రోజు ఉపవాస దీక్షలు, దానధర్మాలు, ఆధ్యాత్మిక సందేశాలతో రంజాన్ మాసం సాగుతుంది. మహమ్మద్ ప్రవక్త ప్రస్తావించిన ప్రకారం ఉపవాస దీక్షలతో ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, క్రమశిక్షణ, సహనం, ధాతృత్వం, పవిత్ర జీవనం, ఆర్థిక సమానత్వం, సర్వమానవ సౌభ్రాతృత్వం కచితర ఉత్తమ గుణాలు అలవడతాయని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. చెడు కార్యాలు, అన్యాయం, అధర్మం మనసులోకి రానివ్వకుండా పాప



క్రియల నుంచి దూరంగా ఉంటూ ‘అల్లాహ్’ స్మరణ చేస్తూ తనకు తాను అంతర్గతంగా ఆత్మ ప్రక్షాళన చేసుకోవడమే. రంజాన్ మాస ప్రత్యేకతని కొనియాడారు. పడమటి నాయుడు పల్లి గ్రామంలో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ ఖాజా రసూల్ కు అల్లాహ్ దీవెనలు ఎల్లపుడు ఉండాలని కోరుకుంటూ వారికి ప్రత్యేక ధన్యవాదా తెలియజేసారు. ఇస్తార్ విందులో రాంతుల్లా ,రఫీ, ముజామిల్, మహబూబ్ బాష, సాహుల్, సద్దాం, లాంద్ బాషా ముస్లిమ్ పెద్దలు తదితరులు

# పేదల అభ్యున్నతి వైఎస్ఆర్సిపి తోనే సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి



జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షం

దాసరపల్లిలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాజగోపాల్ రెడ్డి అభినవరెడ్డి ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : పేద వర్గాల అభ్యున్నతులతో పాటు రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఉదయగిరి నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి శనివారం ఉదయగిరి మండలంలోని దాసరిపల్లి ఇఫ్తార్ ఇందులో పాల్గొని అన్నారు మేకపాటికి గ్రామానికి విచ్చేసిన మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్ర సుభిక్షంగా ఉందని అన్నారు మన ప్రభుత్వ పాలనలో గడిచిన ఐదు సంవత్సరాలు కాలంలో ప్రజలకు అందజేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూనే రానున్న రోజుల్లో ప్రజలు ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కారం కొరకు చర్యలు గురించి వివరిస్తున్నట్లు తెలిపారు ఇఫ్తార్ విందులో పాల్గొన్న మేకపాటి పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మసీదులో ముస్లిం సోదరులు తో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దాసరపల్లి గ్రామ సర్పంచ్ సయ్యద్ గౌస్ మొహిదీన్ వినయ్ రెడ్డి అభినవ్ రెడ్డి హక్కుల రెడ్డి వర్ఫ్ బోర్డ్ డైరెక్టర్ గడియాల్సి ఎస్థాని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి ఆలీ అహ్మద్ రమణయ్య వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# మసీదులో ఇఫ్తార్ లో పాల్గొన్న ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి

చేజర్ల మార్చి 30 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) మండల కేంద్రంలోని జామియా మసీదులో చేజర్ల మండలం ముస్లిం సోదరులు నేటి సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గం శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పట్టణ ముస్లిం సోదరులతో పాటు కార్యక్రమా నిర్వాహకులు సిరాజుద్దీన్ చేజర్ల గ్రామంలోని జామియా మసీద్ ముత్తవల్లిలు షేక్ మస్తాన్ షేక్ మస్తాన్ సాహెబ్ మరియు మండల వైఎస్ఆర్సిపి నేతలు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేని నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి అనంతరం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రోజంతా ఉపవాసం



ఆచరించి సాయంత్రం ఇఫ్తార్ సమయానికి వారితో కలిసి తాను కూడా పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి తెలిపారు.

# పెన్షనర్లకు, ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలిచ్చే రోజులు అతిదగ్గరలో ఉన్నాయి.



నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారంలో టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి.

నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):నెల్లూరు సిటీ నియోజకవర్గం 54వ డివిజన్లోని పలు ప్రాంతాల్లో నేడు టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, పొంగూరు నారాయణ గార్లకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు సిటీ నిజమైన అభివృద్ధి జరగాలంటే ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేగా నారాయణ గెలవాల్సిన అవసరం ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కుంటుబడిపోయిన వ్యవస్థలన్నీ రెండు నెలల్లో ఏర్పడనున్న కూటమి ప్రభుత్వంలో బాగవుతాయని అన్నారు. ప్రభుత్వ పెన్షనర్లు, ఉద్యోగులు కూడా ఒకటో తేదీ వస్తుందంటే తమ నెలవారీ అవసరాలకు, ఈఎంఐలకు దిక్కుతోచని పరిస్థితిలోకి వైసీపీ ప్రభుత్వం తెచ్చిందని, గత నాలుగేళ్లుగా ఒక్క నెలలో కూడా ఒకటో తేదీన జీతాలు వేసిన పాపాన పోలేదని అన్నారు. రానున్న ప్రభుత్వంలో రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు, సాధారణ ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు ఇస్తారని, వైసీపీ ప్రభుత్వంలో లాగా అడ్డగోలు అప్పులకు వెళ్లరని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేకపాటి దంపతులతో బొల్లినేని రామారావు భేటీ.

## ఉదయగిరి నియోజకవర్గంలోని పలు విషయాల పై భేటీలో చర్చా.

మర్రిపాడు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి స్వగృహం నందు ఉదయగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లినేని రామారావు మేకపాటి దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మరియు వారి సతీమణి టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకపాటి శాంతి కుమారి బొల్లినేనికి ఆత్మీయ స్వాగతం పలికారు. భోజనం అనంతరం ఇరువురు పలు విషయాలపై చర్చించుకున్నారు.



# మాజీ ఐఏఎస్ తొగర్ల చిరంజీవిని ఘనంగా

## సన్మానించిన అబ్బగోని అశోక్ గౌడ్ మరియు బీసీ నాయకులు



ఆర్మూర్ మార్చి 30 వాస్తవ తెలంగాణ న్యూస్ :నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ లో గల ప్రముఖ విద్యా సంస్థ సాయి సూర్య ప్రైవేట్ పాఠశాల 25 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్య అతిథిగా సాయి సూర్య స్కూల్ యాజమాన్యం ఆహ్వానించడంతో మాజీ ఐఏఎస్ అధికారి తొగర్ల చిరంజీవి ఈ కార్యక్రమానికి హాజరైనారు.విద్యార్థులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు వారి పిల్లల యొక్క నాట్యాన్ని చూసి మంత్ర ముగ్ధులైనారు.మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... చదువు పైన దృష్టి సారించాలని రాబోయే కాలంలో విద్యార్థులు చదువుకు పెద్దపీట వేసి అంచలంచెలుగా ఎదగాలని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తాను కూడా చిన్నప్పటి నుంచి ఎంతో కష్టపడి చదువుకొని ఈ స్థాయికి వచ్చానని.. మీరు కూడా కష్టపడి చదివి మీయొక్క తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని తెలియజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు , బహుజన లెఫ్ట్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అబ్బగోని అశోక్ గౌడ్ మరియు బీసీ నాయకులు చిరంజీవి ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మాజీ సర్పంచ్ సదాశివ్, పాఠశాల యజమాన్యం, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిఎస్ఎస్ఎం నిజామాబాద్ జిల్లా కమిటీ అధ్యక్షులుగా బి. సాయి కృష్ణారెడ్డి నియామకం



ఆర్మూర్ మార్చి 30 వాస్తవ తెలంగాణ న్యూస్ :పిఎస్ఎస్ఎం నిజామాబాద్ జిల్లా కమిటీ ని హైదరాబాద్ పిరమిడ్ స్పిరిచువల్ ట్రస్ట్ మహేశ్వరమహా పిరమిడ్ చైర్మన్ కె. విజయభాస్కర్ రెడ్డి నియమించడం జరిగింది. జగద్గురువు బ్రహ్మర్షి పితామహ సుభాష్ పత్రీజీ గారి ఆశయ సాధనలో భాగంగా ధ్యానం శాఖాహారం పిరమిడ్ శక్తిని గ్రామ గ్రామానికి గడపగడపకు ఇంటింటికి తీసుకెళ్లడం కొరకు పి ఎస్ ఎస్ ఎం వ్యవస్థా పనిచేయాలని ఆత్మకు నాలు అయ్యేంతవరకు ప్రతి పిరమిడ్ మాస్టర్ పనిచేయాలని ఈ సందర్భంగా విజయ్ భాస్కర్ రెడ్డి ఆదేశించారు. పిఎస్ఎస్ఎం నిజామాబాద్ జిల్లా కమిటీ, 1. బి. సాయి కృష్ణారెడ్డి అడ్వకేట్ అధ్యక్షులు 2. మామిడి లక్ష్మణ్ రెడ్డి ఉపాధ్యక్షులు. 3.అమరవాజి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి 4. టి. రాజశేఖర్ సంయుక్త కార్యదర్శి 5. సుఖాల లక్ష్మణ్ కోశాధికారి. 6. ప్రేమ్ కుమార్ కార్యనిర్వాహక కార్యదర్శి. 7. బొడ్డు దయానంద్ ముఖ్య సలహాదారులు. 8. శ్రీమతి లక్ష్మి రెడ్డి గౌరవ సభ్యురాలు 9. యం. సాయినాథ్ గారు గౌరవ సభ్యులు. 9మంది సభ్యులతోజిల్లా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా ధ్యానం ప్రచారం చేయడం జరుగుతుంది.






# ఆర్మూర్ శ్రీ చైతన్య విద్యార్థినికి నటరాజ నంది శివ కళా పురస్కార్ అవార్డ్

ఆర్మూర్ మార్చ్ 30 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న పి.చైత్రిక ఈ నటరాజ నంది శివ కళా పురస్కార అవార్డ్ కి ఎంపిక అయ్యిందని పాఠశాల ప్రిన్సిపాల్ ముత్తు నందిపాటి తెలిపారు. కీర్తి ఆర్ట్ అకాడమీ వారి ఆధ్వర్యంలో శివరాత్రి పండుగ మరియు జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం నాడు హైదరబాద్ లోని సరస్వతీ కళా పరిషత్ హాల్ అబిడ్స్ లో నిర్వహించిన క్లాసికల్ డ్యాన్స్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సంధర్భంగా ఆర్మూర్ శ్రీ చైతన్య విద్యార్థికి పి. చైత్రిక కి ఈ అవార్డ్ ని ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ముత్తు, ప్రైమరీ కో ఆర్డినేటర్ ప్రసన్న చైత్రిక ను మరియు చైత్రిక తల్లిదండ్రులను అభినందించడం జరిగింది

# బీజేపీవి అన్నీ స్వార్థ రాజకీయాలు





కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో వైసిపి వ్యవస్థలను పూర్తిగా భ్రష్టు పట్టించారు.
వైసిపి పథకాలన్నీ కరిగిపోయే బొంబాయి మిఠాయి లాంటి పథకాలే.
వైసిపి నాయకులు ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారు.

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఆలూరు ఇంఛార్జ్ వర్యులు చిప్పగిరి లక్ష్మీనారాయణ.**

ఆలూరు మార్చి 30 వాస్తవ తెలంగాణ న్యూస్:- ఆలూరు నియోజకవర్గంలో ప్రజా సంక్షేమం, త్రాగునీరు- సాగునీరు, రోడ్లు, విద్యాలయాల అభివృద్ధి చేసింది ఒకే ఒక్క కాంగ్రెస్ పార్టీనేనని కాంగ్రెస్ పార్టీ ఆలూరు ఇంఛార్జ్ వర్యులు చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో ఏదైనా శాశ్వతమైన పథకం చేసిందా, బటన్ నొక్కుతే సరిపోతుందా, వైసిపి పథకాలన్నీ కరిగిపోయే బొంబాయి మిఠాయి లాంటి పథకాలే అని మండిపడ్డారు. ఆలూరు మండల కేంద్రంలో కనీసం తాగేందుకు నీళ్లు లేక ఆలూరు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైసిపి నాయకులు ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారు. మీరు నిజంగా అభివృద్ధి చేసుంటే ధైర్యమున్న వైఎస్ఆర్ నాయకులు ప్రజా వేదిక పెట్టండి. ఏ పార్టీ అభివృద్ధి చేసిందో ప్రజలే చెబుతారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల కార్పోరేషన్ లకు రావాల్సిన నిధులు రాకుండా ఆయా సామాజిక వర్గాలను మరో 30 సంవత్సరాలు వెనక్కి తీసికెళ్ళిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే చెందుతుందన్నారు.ఆలూరు నియోజకవర్గంలో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని విజ్ఞానులు, విద్యావంతులు, ప్రజాస్వామ్యవాదులందరు బాగా ఆలోచించుకుని ఓటేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిప్పగిరి మండల అధ్యక్షులు దేగులపాడు మంజునాథ్, సీనియర్ నాయకులు కరెంటు గోవిందు, స్వామిదాస్, కేసరి పులికోండ, వీరాంజనేయులు, శివ,

# రామన్న పేట ఎంపీపీ గా నాగటి ఉపేందర్



రామన్నపేట - వాస్తవ తెలంగాణన్యూస్ :లిరామన్నపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు(ఎంపీపీ)గా నీర్నేముల సిపిఎం ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీగా బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఎంపీపీగా ఉన్న కన్నెబోయిన జ్యోతి బలరాం అనివార్య కారణాలవల్ల రాజీనామా పెట్టడంతో ఎంపీపీ పదవికి ఖాళీ ఏర్పడింది. దీంతో జడ్పీ సీఈవో ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో భూక్య యాకూబ్ నాయక్ ఇంచార్జ్ ఎంపీపీగా నియమిస్తూ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నాగటి ఉపేందర్ మాట్లాడుతూ అధికారుల, ప్రజాప్రతినిధుల సహకారంతో మండల అభివృద్ధికి తోడ్పడతానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# ఆలూరు తాలూకాలో సుడిగాలి పర్యటన చేస్తున్న వీరభద్ర గౌడ్





ఆలూరు మార్చి 30 వాస్తవ తెలంగాణ న్యూస్:ఆలూరు నియోజకవర్గానికి మన తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు, సమైక్యాంధ్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మన ఆలూరు తాలూకా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వీరభద్ర గౌడ్ ని నియమించినందుకు శ్రీవీరభద్ర గౌడ్ చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలుపారు అనంతరం ఎల్లార్తి శ్రీగురు శేక్షావలి,శ్రీశాశావలి స్వామి వారిని అలాగే వీరభద్ర గౌడ్ స్వగ్రామమైన బొమ్మగుండనహల్లి దేవత శ్రీరాములమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బాబుగారు పేదల అభ్యున్నతి కోసం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ఆయా గ్రామాల ప్రజలకు వివరించి తెలియజేశారు. ఈకార్యక్రమంలో యువ నాయకులు గిరిమల్లేశ్ అలాగే ఎల్లార్తి మరియు పెద్దహ్యాట, బొమ్మ గుండన హల్లి, చిన్నహ్యాట గ్రామాల టిడిపి నాయకులు మరియు ఆలూరు తాలూకా ఆరు మండలాల టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు,వివిధ హోదాలలో ఉన్న టిడిపి నాయకులు కార్యకర్తలు అందరూ పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో మృతి చెందిన జింక



## వన్య ప్రాణులను రక్షించాలి కొడారి వెంకటేష్

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అభయారణ్యం లో శనివారం వీధి కుక్కలు జింక పై దాడి చేసి చంపి తిన్న సంఘటన చాలా బాధాకరమైన సంఘటన అని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదాద్రి నృసింహ అభయారణ్యం పేరుతో లక్షల రూపాయలు ఖర్చుచేసి వన్యమృగ సంరక్షణ కేంద్రంను రాయగిరి సమీపంలో ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. అధికారుల పర్యవేక్షణ, సెంట్రీ కాపలాతో వన్య ప్రాణులకు నిరంతరం రక్షణ కల్పించాలి. కానీ గత కొంత కాలంగా అధికారుల నిర్లక్ష్యం కారణంగా వన్య ప్రాణులకు రక్షణ లేకుండా పోయిందని ఆయన అన్నారు. సెంట్రీ ల నిర్లక్ష్యం కారణంగానే ఊర కుక్కలు అభయారణ్యం లోకి ప్రవేశించి జింక ను వేటాడాయని ఆయన ఆరోపించారు. సెంట్రీ డ్యూటీ చేసే వారు అభయారణ్యం చుట్టూ ఉన్న ఫెన్సింగ్ ను నిరంతరం పరిశీలించాలని, బయటి జంతువులు లోనికి రాకుండా, లోపటి జంతువులు బయటకు వెళ్ళకుండా చూడాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. వేసవిలో వన్య ప్రాణులకు నీటి వసతి, నీడ వసతి, ఫెన్సింగ్ లాంటి సమస్యలు లేకుండా అధికారులు చూడాలని ఆయన డిమాండ్ చేశారు. వన్య ప్రాణి జింక మృతికి కారణమైన వారిని గుర్తించి, వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆయన కోరారు.

# చంద్రబాబు పర్యటన విజయవంతం





## నాయకులు కార్యకర్తలు జోష్ రోడ్ షోలు బహిరంగా సభలు

నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ఉమ్మడి నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని శుక్రవారం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన కావలి వింజమూరులో నిర్వహించిన రోడ్డు షోలు బహిరంగ సభలు పూర్తిస్థాయిలో సక్సెస్ అయినవి తొలిత కావలి పట్టణంలో శుక్రవారం సాయంత్రం ప్రజాగళం పేరుతో బహిరంగ సభ నివాహించారు. ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కావ్యకృష్ణా రెడ్డిని నియోజకవర్గ ప్రజలకు పరిచయం చేశారు. అనంతరం బహిరంగ సభను నిర్వహించరు తరువాతా ఉదయగిరి నియోజకవర్గంలోని రోడ్ షో నివ్వహిచి ఉదయగిరి అసెంబ్లీ అభ్యర్థి కాకర్ల సురేష్ ను నియోజకవర్గ ప్రజలకు పరిచయం చేశారు. బహిరంగా సభ నివ్వహించారు ఈ సభలకు జనసేన, బీజేపీ, టీడీపీ కార్యకర్తలు వేలాది మంది తరలి వచ్చారు. ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత తొలిసారి చంద్రబాబూ పర్యటన పూర్తిస్థాయిలో సక్సెస్ అవడంతో మే 13న జరగనున్న ఎన్నికలో ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని పది నియోజగావర్గాల్లోను నెల్లూరు పార్లమెంట్ స్థానని తమ పార్టీ కైవసం చేసుకోబోతుంది అని తెలుగు తమ్ముళ్ళు ఆనందంలో మునిగి తేలుతున్నారు. ఏది ఏమైనప్పటికీ మే 13న జరుగుతున్న ఎన్నికలో నెల్లూరు ప్రజలు ఎటువంటి తీర్పుని ఇస్తారో కాలమే నిర్వహిస్తోంది మరి.

# ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోండి



**-స్వీప్ కార్యక్రమం ద్వారా పట్టణంలో భారీ ర్యాలీ**

**-ర్యాలీ లో పాల్గొన్నా ఆర్డీఓ, డిఎస్పీ,వివిధ శాఖాధికారులు, సిబ్బంది**

గూడూరు, వాస్తవ తెలంగాణ : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అసెంబ్లీ, లోక్ సభ సాధారణ ఎన్నికలలో భాగంగా గూడూరు పట్టణంలోని డివిజన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరియు ఆర్డిఓ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కల్పించే విధంగా స్వీప్(సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్) అనే కార్యక్రమం ద్వారా స్థానిక ఆర్డీవో కార్యాలయం నుండి భారీ ర్యాలీని చేపట్టారు. గడియారం స్తంభం కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. టవర్ క్లాక్ కూడలి వద్ద ఆర్డీవో కిరణ్ కుమార్ డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. పాఠశాల విద్యార్థునలు ఓటర్లకు అవగాహన కల్పించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఓటు హక్కు అనేది ఎంతో విలువైనదని అలాంటి ఓటును అమ్ముకోరాదని ఓటును స్వచ్ఛందంగా మీ ఇష్టానుసారం ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి మరియు డివిజన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు సిబ్బంది వందల సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

# లక్ష్మీనరసింహ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి



ఆర్మూర్ మార్చి 30 వాస్తవ తెలంగాణ న్యూస్ : ఆర్మూర్ మండలం అందాపూర్ గ్రామంలో లక్ష్మీనరసింహ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో గ్రామస్తులు,కాంగ్రేస్ నాయకులు, ఆలూరు మండల అధ్యక్షులు ముక్కెర విజయ , మారుతి రెడ్డి , ఆర్మూర్ మున్సిపల్ కౌన్సిలర్ కొంత మురళి పాల్గొన్నారు

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028